

2 లో

## ప్రజల ఐక్యతకు ఫలితం..
## టీబీ రహిత గ్రామంగా హస్తాల్పూర్

- డీఎంహెచ్ఓ చేతుల మీదుగా సర్పంచ్ నరసింహారెడ్డికి ఘన సత్కారం


# సంగారెడ్డి మెదక్

శుక్రవారం 09 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:07


# రాహుల్ గాంధీ అరెస్టు.. ప్రజాస్వామ్య గొంతు నొక్కే కుట్ర






-ప్రశ్నించే నాయకుడిని అణచలేరు..

- ఓట్ల తొలగింపుపై పోరాటం ఆగదు

-కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి:

- నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడికి నిదర్శనమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకుడి గొంతును అరెస్టులతో అణచివేయలేరని అన్నారు. అడ్డగోలు ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం టీపీసీసీ, ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు నిర్వహించిన ర్యాలీ, నిరసన కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు.

వివరాలు 2లో

# ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు..

- జహీరాబాద్‌లో జాతీయ రహదారిపై యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో...

**జహీరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి న్యూస్)**

ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జహీరాబాద్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి గార్ల ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారి 161 పై జహీరాబాద్ టౌన్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ గారిని అరెస్ట్ చెయ్యడం అప్రజాస్వామికం అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరా లను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని కోరారు.

వివరాలు 2లో



# రెండవ రోజు సంగారెడ్డిలో దీక్ష కొనసాగించిన జగ్గారెడ్డి, నిర్మల

-కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా బుధవారం దీక్ష చేపట్టిన జగ్గారెడ్డి దంపతులు

-రాహుల్ కు మద్దతుగా రాత్రింబవళ్లు దీక్ష వేదికపైనే నిరసన తెలిపిన జగ్గారెడ్డి, నిర్మల

తమ అగ్రనేత ఉద్యమం చేసినన్నాళ్లు తమ పోరాటం కూడా కొనసాగుతుందని వెల్లడి

జగ్గారెడ్డి దంపతుల దీక్షకు మద్దతుగా తరలివచ్చిన ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, సంగారెడ్డి ప్రజలు

సంఘీభావం తెలిపిన పొదెం వీరయ్య, ధర్మపురి సంజయ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**
కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి








మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి చేపట్టిన దీక్ష రెండో రోజూ కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు, వివిధ సంఘాల నాయకులు దీక్షా శిబిరానికి తరలివచ్చి సంఘీభావం తెలిపారు.భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి జగ్గారెడ్డి దంపతులకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి నియోజకవర్గంలో రానున్న రోజుల్లోనూ సంఘీభావ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగ్గారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు.. ప్రజాస్వామ్య గొంతు నొక్కే కుట్ర

మొదటిపేజీ తరువాయి



లోక్‌భవన్ వైపు వెళ్తున్న నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్ లకు తరలించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ బాధ్యత అన్నారు. అలాంటి గొంతును అణచివేసేందుకు అరెస్టులను ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరఫున నిలబడటం ప్రతిపక్షాల రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు.అరెస్టులు, కేసులు, బెదిరింపులతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదన్నారు. రాహుల్ గాంధీని అరెస్టు చేసినంత మాత్రాన కాంగ్రెస్ వెనక్కి తగ్గదని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా ఓట్ల తొలగింపు జరిగిందంటూ కాంగ్రెస్ చేస్తున్న పోరాటాన్ని అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని నీలం మధు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, ఇండియా బ్లాక్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల ఐక్యతకు ఫలితం.. టీబీ రహిత గ్రామంగా హస్తాల్పూర్

మొదటిపేజీ తరువాయి



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 08:**
టీబీ నిర్మూలన దిశగా వెల్దుర్తి మండలం హస్తాల్పూర్ గ్రామం మరో ముందడుగు వేసింది. గ్రామంలో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాకపోవడంతో మెదక్ జిల్లాలో టీబీ రహిత గ్రామంగా హస్తాల్పూర్ ప్రత్యేక గుర్తింపు సాధించింది. జిల్లాలో ఎంపికైన 13 టీబీ రహిత గ్రామాల్లో హస్తాల్పూర్ స్థానం సంపాదించుకోవడం విశేషంగా నిలిచింది.మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. గ్రామంలో టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానిత లక్షణాలను గుర్తించడం, వైద్య పరీక్షలకు ప్రజలను ప్రోత్సహించడం వంటి చర్యలకు అధికారులు ప్రశంసలు తెలిపారు.గ్రామ ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల చొరవ, వైద్య సిబ్బంది సమన్వయం ఫలితంగానే హస్తాల్పూర్‌కు ఈ ఘనత దక్కిందని అధికారులు పేర్కొన్నారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.హస్తాల్పూర్‌ను టీబీ రహిత గ్రామంగా కొనసాగించేందుకు భవిష్యత్తులోనూ ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు కలిసికట్టుగా పనిచేయాలని అధికారులు సూచించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు..

మొదటిపేజీ తరువాయి

ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ వైస్ ఎంపీపీ రాములు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యదర్శి మల్లి కార్జున్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్‌రెడ్డి, రవీందర్ చౌహాన్, నరేష్ బబ్లూ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ధర్మ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిరణ్‌కుమార్ గౌడ్, రాఘవేందర్, సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు నాయక్, సంతోష్‌రెడ్డి, జహీర్ అరబ్బీ, రాంచంద్రా రెడ్డి, అక్షయ్ జాదే, నవీద్, కుమ్మరి రాజు, రఘుపతి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్తర్ గోరి, ఇమామ్ పటేల్, నర్సింహారెడ్డి, సోమప్ప, సురేష్‌తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాల్లో పోలీసుల నిఘా

## - విద్యార్థుల భవిష్యత్తుకు పోలీసుల రక్షణ కవచం
## - పాన్ షాపులు, కిరాణా షాపు యజమానులకు కఠిన హెచ్చరిక
## - వెల్దుర్తి ఎస్సై కరుణాకర్ రెడ్డి

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 08:**

పాఠశాల విద్యార్థులను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు వెల్దుర్తి పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎస్సై కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలను పోలీసులు తనిఖీ చేశారు.విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి, ఇతర నిషేధిత మరియు మత్తు పదార్థాలను విక్రయించడం,





సరఫరా చేయడం లేదా ప్రోత్సహించడం చేస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని షాపు యజమానులను హెచ్చరించారు.పాఠశాలల సమీపంలో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు లేదా మత్తు పదార్థాల విక్రయాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.వెల్దుర్తి పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ విక్రయాలకు తావులేకుండా నిఘా మరింత పెంచుతామని ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. యువత భవిష్యత్తుతో చెలగాటమాడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# హత్నూర స్మశాన వాటికకు విద్యుత్ స్తంభాలు శాంక్షన్

**హత్నూర 8 అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రమైన హత్నూర లో మైనార్టీ స్మశాన వాటికకు గురువారం నాడు గౌరవనీయులైన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆదేశానుసారం మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మా హత్నూర గ్రామ మాజీ సర్పంచ్ వీరస్వామి గౌడ్ సహకారంతో హత్నూర గ్రామ మైనారిటీల స్మశాన వాటికకు కరెక్ట్ స్తంభాల తీగలు (వైర్) మరియు ట్రాన్స్ఫార్మర్ వైరు ఇవాళ మంజూరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ 8వ వార్డు సభ్యులు షకీరా ఆసిఫ్ మరియు ధనుంజయ్ మాజీ వార్డ్ మెంబర్ ఖదీర్ మైనారిటీ మత పెద్దలు అబ్దుల్ భారీ ముఫ్తీ, సీనియర్ నాయకులు ఇస్మాయిల్,వజీద్ బాయ్,అబ్దుల్ కదీర్,అజ్జు,ఆసిఫ్,కరెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మేము మైనార్టీ యువకులు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న వైర్ తీగలను సాంక్షన్ చేయాలని పట్టు కరెంట్ తీగలు వేయాలని నాయకులను కోరడం జరిగింది ముఖ్యంగా దీనికి చాలా కృషి చేసిన మదన్ రెడ్డి గార్కి ఆవుల రాజు రెడ్డి గార్కి మరియు సర్పంచ్ వీరస్వామి గౌడ్ గార్కి అప్పటి ఏ ఈ విజయ్ కుమార్ సార్,ఇప్పటికీ ఏ ఈ రాఘవ సార్ గార్కి లక్ష్మీకాంత రెడ్డి గార్కి దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు హత్నూర మైనార్టీ బృందం.



# శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ
# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

## - ఎస్పీ డి.వి శ్రీనివాసరావు

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 08:**






మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు బుధవారం శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పరిపాలనా వ్యవహారాలు,కేసుల దర్యాప్తు,రికార్డుల నిర్వహణ,సిబ్బంది పనితీరును పరిశీలించారు.ప్రజలకు పోలీసుల నుంచి వేగవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని జనరల్ డైరీ,ఎఫ్ఐఆర్‌లు,కేసు డైరీలు,క్రైమ్ రికార్డులు,రిమాండ్ ఫైళ్లతో పాటు వివిధ రిజిస్టర్లను ఎస్పీ పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసులు,దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లు,సీసీ నంబర్లు రాని కేసుల వివరాలను ఎస్సై మధుకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన దర్యాప్తు పూర్తి చేసి కేసులను త్వరితగతిన న్యాయస్థానాల్లో సమర్పించాలని ఆదేశించారు.స్టేషన్ సిబ్బంది విధుల నిర్వహణ,వర్టికల్స్ అమలు,రిసెప్షన్ నిర్వహణపై ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఏడాది మూడు కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు విధించేలా న్యాయస్థానాల్లో తీర్పులు రావడానికి కృషి చేసిన ఎస్సై మధుకర్‌రెడ్డి,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదుల కోసం వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు,వృద్ధులు,చిన్నారుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అర్హత ఉన్న ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండలంలోని ప్రధాన కూడళ్లు,గ్రామాలు,అంతర్ జిల్లా సరిహద్దు మార్గాల్లో బ్లాకోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాల గస్తీని పెంచాలని సూచించారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు.పాత నేరస్థుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలు,వ్యాపారులకు అవగాహన కల్పించాలని,'నేను సైతం' కార్యక్రమం ద్వారా సీసీటీవీ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు కృషి చేయాలని సూచించారు.గంజాయి,అక్రమ మద్యం,జూదం తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు.గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్‌లైన్ మోసానికి గురైన వారు వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సిబ్బంది యూనిఫాం,విధి నిర్వహణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో తూప్రాన్ సీఐ వెంకటరాజుగౌడ్,ఎస్‌బీసీఐ సందీప్‌రెడ్డి,శివ్వంపేట ఎస్సై మధుకర్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ తె అంబేద్కర్ రస్తాచౌ లో విద్యుత్ సమస్యలపై రైతుల ధర్నా రాస్తారోక



**హత్నూర 8 అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

మండల్ దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నాడు రైతులు విద్యుత్ సమస్యలపై ఆందోళనకు దిగారు భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘం రైతులు మాట్లాడుతూ ప్రస్తుత విద్యుత్ సరపరలు తరచూ అంతరాయాలు ఏర్పడడంతో పాటు ఓల్టేజ్ సమస్య కూడా తీవ్రంగా ఉంటుందని వారు ఆరోపించారు.దీంతో బోరు మోటార్లు సైతం కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మోటార్లు మరమ్మతులకు గురి కావడం కొత్త మోటార్లు ఏర్పాటు చేసుకోవాల్సి రావడంతో ఆర్థిక భారం పడుతుందని మరోవైపు వరి పొట్ట దశకు చేరుకున్న వారి పంటకు సకాలంలో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేశామని వారు అన్నారు విద్యుత్తు సమయానికి అందకపోవడంతో పంటలు దెబ్బతింటే తమ పరిస్థితి ఏంటి అని వారు అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కొరత లేకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హత్నూర మండల పలు గ్రామాల భారతీయ కిసాన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత మాలధారణ

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 08:**

శివ్వంపేట మండలం తాళ్లపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాను,సీత్య,బిక్య తండా,తాళ్లపల్లి తండాలలో జై సేవాలాల్.. జై జై సేవాలాల్.. జై జగదాంబ మాత నినాదాల మధ్య శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్,జగదాంబ మాత మాలధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గురు మహారాజ్ మునావత్ రవి మాట్లాడుతూ మాలధార చేసిన భక్తులు 11 రోజుల పాటు ఉపవాస దీక్ష ఉండి,సంత్ సేవాలాల్ మహారాజుని,జగదంబ మాతని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని తెలిపారు, అనంతరం మాల ధారణ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ని భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ కార్యక్రమంలో మూడ్ శ్రీనివాస్,కారంటోట్ తిరుపతి రాథోడ్,మునావత్ రమేష్, గూగులోత్ రవి,మలోత్ పందు,కె.సుమన్,ఎం.శ్రీనివాస్,డి.పరశు రామ్,టీ.రవి, ఎం.అనిల్ అలియాస్ కాలూ,డి.నితిన్ అలియాస్ అద్దూ,డి.విక్రమ్,ఎం.రాజ్‌కుమార్,ఎం.శ్రావణ్‌కుమార్,కె.దేవేందర్,డి.ఆదిత్య రామ్,ఎం.చింటూ,ఎం.సిద్దు, ఎం.సూర్యకాంత్,ఎన్.సురేష్,డి.మోతిలాల్,బి.శ్రీనివాస్ తదితరులు మాలధారణ చేశారు.



## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పంచమి చంద్రం

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 08 :**

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మనోహరాబాద్ మండలం గౌతోజిగూడ గ్రామానికి చెందిన పంచమి చంద్రం నియమితులయ్యారు.బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పంచమి చంద్రం మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గౌతోజిగూడ సర్పంచ్ నాగరాజుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## దుర్గా మాత నవరాత్రుల సందర్భంగా అన్నదానానికి 50,000 విరాళం

**వట్టిపల్లి అక్టోబర్ 8 ప్రజా జ్యోతి**

వట్‌పల్లి మండల కేంద్రంలోని దుర్గా మాత ఆలయంలో నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు నిర్వహించనున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు పెద్దపట్ల వినయ్ గౌడ్ గారు ₹50,000 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వట్‌పల్లి గ్రామ సర్పంచ్ మచ్కూరి రవీందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, చీూఖ× ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, వార్డు సభ్యులు నర్సింహ గౌడ్, బాగ్లీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులు బాగన్న, కిష్టయ్య, దుర్గయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ సందీప్ కుమార్

## - వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**

ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా నూతనంగా నియమితులైన సందీప్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.



# సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలి

## - డిజిటల్ అలవాట్లపై అప్రమత్తంగా ఉండాలి.

## - డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**

విద్యార్థులు ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను పెంపొందించుకోవడంతో పాటు సాంకేతికతను ఆలోచనాత్మకంగా, ప్రయోజనకరంగా వినియోగించాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్ ఐయాన్) నాణ్యత, విశ్లేషణ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతికతమానసిక ఆరోగ్యం' అంశంపై మేధోపరమైన, పర్యావరణ, సామాజిక, భావోద్వేగ, ఆర్థిక, ఆధ్యాత్మిక, వృత్తిపరమైన, శారీరక అంశాల మధ్య సమతుల్యతే సంపూర్ణ ఆరోగ్యానికి కీలకమన్నారు. సాంకేతికత మానసిక ఆరోగ్యానికి ఉపయోగకరమైన వనరుగా నిలిచే అవకాశం ఉన్నప్పటికీ, అధిక స్క్రీన్ సమయం, సోషల్ మీడియా వినియోగం, డిజిటల్ ఓవర్‌లోడ్, సైబర్ బెదిరింపులు, సామాజిక పోలికలు, నిద్రకు అంతరాయం వంటి సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఇంజనీరింగ్, ఐటీ విద్యార్థులు అధిక విద్యా ఒత్తిడి, ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం, తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి, మానసిక అలసటకు గురయ్యే అవకాశం ఉందన్నారు. డిజిటల్ డిటాక్స్, ఆన్‌లైన్ కౌన్సెలింగ్, తోటివారి మద్దతు, అభ్యాస వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని మహిళా సాధికారత సెల్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి పర్వేకర్, సభ్యుల సహకారంతో నిర్వహించారు.

### గీతంలో ఎన్‌సీసీ ర్యాంకుల ప్రదానోత్సవం



నాయకత్వం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగా గీతం ఎన్‌సీసీ హైదరాబాద్ 33 (టి) బెటాలియన్, సంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ర్యాంకుల ప్రదానోత్సవం నిర్వహించారు. లాన్స్ కార్పొరల్, కార్పొరల్, సార్జంట్, కంపెనీ సార్జంట్ మేజర్, కంపెనీ క్వార్టర్ మాస్టర్ సార్జంట్, జూనియర్ అండర్ ఆఫీసర్, సీనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకులకు పదోన్నతి పొందిన క్యాడెట్లను ఈ సందర్భంగా సత్కరించారు.కొత్త బాధ్యతలను గర్వం, నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ తోటి క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు సూచించారు. ఎన్‌సీసీ ర్యాంకులు విశ్వాసం, బాధ్యత, నాయకత్వం, సేవకు ప్రతీకలని పేర్కొన్నారు. పదోన్నతి పొందిన క్యాడెట్లు ఎన్‌సీసీ విలువలను నిలబెట్టి గీతంకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.

# రోడ్డు పక్కన పిచ్చి మొక్కల తొలగింపు సర్పంచ్

**వట్టిపల్లి అక్టోబర్ 8 ప్రజా జ్యోతి**

వట్ పల్లి : మండల పరిధిలోని ఉసిరికాపల్లి గ్రామ పరిధిలో రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా వాహనదారులు ఇబ్బందులు, ప్రమాదాలకు గురికాకుండా ఉసిరికాపల్లి గ్రామ సర్పంచ్ సిర్గాపురం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలను తొలగించారు. జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను తొలగించి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవెల్లి రాజు, వార్డు సభ్యులు మోహన్, మాజీ ఎంపీటీసీ నర్సింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు, విజేందర్ రెడ్డి, శివయ్య, గ్రామ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## - ప్రతి గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి .

## - అదనపు కలెక్టర్ ఆర్. పాండు.



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. పాండు అన్నారు .గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఎన్‌సీసీ, మై భారత్ వాలంటీర్లు, ఎంపీడీవోలు, సర్పంచ్‌లు తదితరులతో టీబీ ముక్త్ భారత్ అభియాన్, జోష్ ఉన్నతస్థాయి జిల్లా కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ఆర్. పాండు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, సత్వర చికిత్స అందించడం వంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో టీబీ లక్షణాలు, పరీక్షలు, చికిత్స, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో యువతను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు.ఈ సందర్భముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె. లలితాదేవి, మాట్లాడుతూ ఉ నేషనల్ ట్యూబర్క్యులోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో టీబీ వ్యాధి ముందస్తు గుర్తింపు, సత్వర చికిత్స, నివారణ, కమ్యూనిటీ భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. 2026 సెప్టెంబర్ వరకు జిల్లాలో 1,750 టీబీ కేసులు నమోదయ్యాయని, బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 7 ఫంక్షనల్ ఎక్స్‌రే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, 2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు నిర్దేశిత లక్ష్యంలో 109 శాతం ఎక్స్‌రే వినియోగం సాధించినట్లు ఆమె వెల్లడించారు. టీబీ బాధితులకు నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం అందించడంతో పాటు పోషకాహార సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో క్షయ వ్యాధి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న 144 గ్రామాలను గుర్తించి, నిక్షయ్ శివిర్ క్యాంపుల ద్వారా వల్నరబుల్ జనాభాకు టీబీ స్క్రీనింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కమ్యూనిటీ భాగస్వామ్యం, అవుట్‌రీచ్, క్షేత్రస్థాయి కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు బ్లాక్ స్థాయిలో ఎంపీడీవోల నేతృత్వంలో మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లతో జోష్ (జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ టీబీ ముక్త్ భారత్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.గ్రామపంచాయతీలను టీబీ రహిత పంచాయతీలుగా ప్రకటించేందుకు నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ , సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో గుర్తించిన 41 టీబీ రహిత గ్రామాలకు సంబంధించిన సర్టిఫికెట్లను అదనపు కలెక్టర్ ఆర్. పాండు ఎంపీడీవోలు, సర్పంచ్‌లకు అందజేశారు. అలాగే మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ విద్యార్థులకు





కూడా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. క్షయ వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత భాగస్వాములై సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా టి బి ప్రోగ్రాం అధికారిణి సి హెచ్ అరుణా కుమారి , జెడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీరాజ్ అధికారి, జిల్లా యువజన అధికారి, ఎన్‌సీసీ యూనిట్ కమాండర్, ఎంపీడీవోలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ నోటీసుల పంపిణి వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ, ఎస్ఐఆర్2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి ఎస్ఐఆర్2026 ప్రక్రియపై ఆర్‌డీఓ (ఈఆర్ఓ) లు, తహసీల్దార్లు, (ఏఈఆర్ఓ), మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏఎస్‌డీడీ జాబితాను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి క్లెయిమ్,



అభ్యంతరాన్ని నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన వివరాలు, పత్రాలను సేకరించాలని, నిబంధనల ప్రకారం ఫారం6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలని



ఆదేశించారు. అర్హులైన ఓటర్లకు జాబితాలో స్థానం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

---

# జనం కోసం జర్నలిజం పనిచేయాలి

### - రాజకీయ నేతల మడుగులు ఒత్తే జర్నలిజం - సమాజానికి నిరుపయోగం-

### అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు

### ఇవ్వాలి- టి జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

ప్రజల సంక్షేమం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జర్నలిజం పనిచేయాలని, రాజకీయ నాయకుల మడుగులు ఒత్తే జర్నలిజం సమాజానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (టిజే యూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అన్నారు.గురువారం జిన్నారంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నూతన మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని టి జే యూ జిల్లా అధ్యక్షులు ఎం. గిరి, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బింగి స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వాల మనుగడలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, అయితే ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి జర్నలిస్టు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు, జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన జర్నలిజం అవినీతి, అక్రమాలకు అండగా నిలవకూడదని అన్నారు. ఏ పూటకు ఆ గొడుగు పట్టే విధానాలకు, రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరించే సంఘాల ఒత్తిళ్లకు జర్నలిస్టులు దూరంగా ఉండాలని సూచించారు.టి జే యూ జిల్లా అధ్యక్షులు ఎం. గిరి మాట్లాడుతూ.. ఒకప్పుడు జర్నలిస్టు వృత్తికి సమాజంలో ప్రత్యేక గౌరవం ఉండేదని, ప్రస్తుతం యూట్యూబ్, సోషల్ మీడియా విస్తరణతో జర్నలిజం విలువలు దెబ్బతింటున్నాయని అన్నారు. 1951లో ఏర్పడిన తొలి జర్నలిస్టు సంఘంగా టి జేయూ ప్రస్తావన ఉందని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు కల్పించిన అధికారాన్ని రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకు వినియోగించకుండా ప్రజా ప్రయోజనాలకు పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో నాలుగో స్తంభంగా భావించే మీడియా స్వతంత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని పేర్కొన్నారు.జనం కోసం జర్నలిజం పనిచేయాలి.. అవినీతి,



అక్రమాలకు కాదు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే ధైర్యం కోల్పోయి, రాజకీయ నాయకుల మెప్పు కోసం పనిచేసే జర్నలిజం ప్రజలకు న్యాయం చేయలేదని గిరి పేర్కొన్నారు.అనంతరం పటాన్‌చెరుజిన్నారం మండల టి జే యూ అధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, సభ్యులుగా శేఖర్, పాషాలను నియమించారు.ఈ కార్యక్రమంలో టి జే యూ ఉమ్మడి జిల్లా నాయకులు ఎల్లన్న, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పోచ గౌడ్, గజ్వేల్ టి జే యూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---



# రేపు మంత్రి దామోదర రాజనర్సింహ రాక

### - శని అమావాస్య వేడుకలకు శ్రీకారం..!- భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ఉత్సవాలు

### - ప్రత్యేక పూజలు, హోమాలతో సందడిగా మారిన శని ఘాట్

**జహీరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలోని శ్రీ శని ఘాట్‌లో శని అమావాస్య వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభ మయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించ నున్న ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు శనీశ్వర స్వామివారికి తైలాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 10న శని అమావాస్యను పురస్కరించుకుని శనీశ్వర స్వామివారికి పంచామృతా భిషేకం, తైలాభి షేకం, రుద్రాభిషేకం, శని హోమం, పూర్ణాహుతి తదితర ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. శని అమావాస్య రోజున వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. శని అమావాస్య సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని అవధూత గిరి మహారాజ్ విజ్ఞప్తి చేశారు.

# పంటలు ఎండుతున్నా.. విద్యుత్ కోతలు ఆగవా?

## విద్యుత్ అధికారులను పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించిన రైతులు..

## - జోగిపేట సీఐ జోక్యంతో సద్దుమణిగిన వివాదం

**అందోల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

వ్యవసాయానికి కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన లేకుండా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో సాగునీటిని అందించలేక పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గురువారం అందోల్ మండలం మాసానిపల్లి గ్రామంలో రైతుల ఆగ్రహం ఒక్కసారిగా కట్టలుతెంచుకుంది. విద్యుత్ సమస్యపై గ్రామానికి వచ్చిన విద్యుత్ శాఖ బిల్ కలెక్టర్ కృష్ణదేవరాయలు, లైన్మెన్ రాజుతో పాటు మరో సిబ్బందిని రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో కొద్దిసేపు నిర్బంధించారు. విద్యుత్ సరఫరా ఎందుకు తరచూ నిలిచిపోతోందో అధికారులు స్పష్టంగా చెప్పాలని, పంటలకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయానికి అవసరమైన సమయంలో క్రమబద్ధంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

**పంటలపై తీవ్ర ప్రభావం**

విద్యుత్ కోతల కారణంగా బోర్లు, వ్యవసాయ మోటార్లు పనిచేయక సాగునీరు అందడం లేదని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికే



పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశామని, కీలక దశలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న జోగిపేట సీఐ అనిల్‌కుమార్ మాసానిపల్లికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ సరఫరా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు



శాంతించి విద్యుత్ సిబ్బందిని విడిచిపెట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది.

**విద్యుత్ సరఫరా మెరుగుపడకపోతే ఆందోళన తప్పదని రైతులు హెచ్చరించారు.**

# వార్డు నెంబర్ 3లో రూ.18 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

## - ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు

## - మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

**జహీరాబాద్, అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 3లో డ్రైనేజీ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ గురువారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి, మురుగునీటి సమస్యకు పరిష్కారం కల్పించే ఉద్దేశంతో ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు మున్సిపల్ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను గుర్తించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. డ్రైనేజీ పనులు పూర్తయిన అనంతరం మురుగునీరు నిల్వ ఉండకుండా సాఫీగా ప్రవహించే అవకాశం ఉంటుందని, తద్వారా రోడ్లపై మురుగునీరు చేరడం, దుర్వాసన వంటి సమస్యలు తగ్గుతాయని దోమల వ్యాప్తి కూడా తగ్గుతాయని, పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం ఏర్పడు తుందని తెలిపారు.



జహీరాబాద్ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. ప్రజల తమ ప్రాంతాల్లో ఉన్న సమస్య లను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరిం చేందుకు



చర్యలు తీసుకుంటామని చెప్పారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పనులు త్వరితగి తిన పూర్తి అయ్యేలా అధికారులు పర్య వేక్షించాలని తెలిపారు. డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో వార్డు కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట ప్రయాణికుల నరకయాతన..

# పటాన్‌చెరు వరకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్!



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రజలు తీవ్ర ప్రయాణ ప్రాంగణ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదాశివపేట నుంచి పటాన్‌చెరు వైపు వెళ్లే ఆర్టీసీ బస్సుల సంఖ్య సరిపోక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. హైదరాబాద్ వెళ్లాలంటే గంటల తరబడి వేచి చూడటమే కాకుండా, నిలబడి నడుము విరగ్గొట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. జహీరాబాద్, బీదర్, కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులన్నీ సదాశివపేట బస్టాండ్‌కు చేరుకునేసరికే ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. దాంతో సదాశివపేట నుంచి పటాన్‌చెరు, హైదరాబాద్ వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి కార్మికులు బస్సుల్లోకి ఎక్కడానికే ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా సదాశివపేట నుంచి పటాన్‌చెరు వరకు ప్రత్యేకంగా స్పెషల్ ఆర్టీసీ బస్సులు నడపాలని, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించి ప్రజల రవాణా ఇబ్బందులను తీర్చాలని సదాశివపేట ప్రజలు, ప్రయాణికులు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.